ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

సోమవారం 27-07-2026

మొదటి పేజి తరువాయి

# వైఎస్ షర్మిల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి నారా లోకేశ్ స్పందన

అమరావతి: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల త్వరగా కోలుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. షర్మిల వేగంగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. "షర్మిల గారూ, మీరు త్వరగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉంది. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాను. జాగ్రత్తలు తీసుకోండి" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు షర్మిల చేసిన ట్వీట్‌ను ఆయన రీపోస్ట్ చేశారు. ఇటీవల వైఎస్ షర్మిల పొత్తికడుపు సంబంధిత సమస్యతో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. "అవసరమైన ఉదర శస్త్రచికిత్స నుంచి నేను బాగా కోలుకుంటున్నానని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. మీ అందరి ప్రార్థనలకు, మద్దతుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌పైనే నారా లోకేశ్ స్పందించి, ఆమెకు ఆరోగ్య పరామర్శ తెలియజేశారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ...

క్యూలైన్లు బయటకు విస్తరించి శిలాతోరణం వరకు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. ఆదివారం కావడంతో రద్దీ మరింత పెరిగింది. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ యాత్రను ప్రణాళిక చేసుకోవాలని సూచిస్తున్నారు. నిన్న శనివారం (జులై 25) ఒక్కరోజే 84,488 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 37,061 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.78 కోట్లు వచ్చినట్లు టీటీడీ తెలిపింది. అదేవిధంగా, నిన్న 4.28 లక్షల లడ్డూలు విక్రయించగా, 2.74 లక్షల మందికి అన్నప్రసాదాన్ని అందించారు. వైద్య శిబిరాల్లో 3,789 మందికి చికిత్స అందించారు.

## తెలంగాణ అభివృద్ధిలో గేమ్ చేంజర్ కాబోతున్న బుల్లెట్ ట్రైన్లు

2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించడమే లక్ష్యంగా కేంద్రం పని చేస్తుందని వివరించారు. ప్రయాణికుల రద్దీ సమయాల్లో ఇక్కడి నుంచి అదనపు రైళ్లు నడుపుతామని అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ఘట్టం అని అభివర్ణించారు. రెండేళ్లలో ఈ స్టేషన్ నిర్మించి స్వామి వారి సన్నిధిలో భక్తులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుంచి కేవలం రూ.20తో ఇక్కడికి రావచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం రైళ్లు డీజిల్‌తో నడుస్తున్నాయని తెలిపారు. త్వరలో ఈ లైన్‌ను రూ.300 కోట్లతో విద్యుద్దీకరిస్తామని ప్రకటించారు. ఈ రైల్వేస్టేషన్ నుంచి దేవాలయం వరకు షటిల్ సర్వీస్ బస్సులు నడపాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ రైల్వేస్టేషన్ వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ఉపయోగం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 31 తేదీలోపు సిరిసిల్లకు రైలు సర్వీస్ ప్రారంభిస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది వేములవాడ.. అలాగే 2029లోపు కొత్తపల్లి వరకు ఈ రైల్వే లైన్ పనులు పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ నుంచి యదాద్రి వరకు రూ.500 కోట్లతో ఎంఎంటీఎస్ రైలు పనులు జరగనున్నాయని వివరించారు. అందుకోసం త్వరగా భూసేకరణ చేసి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు. రూ.3,500 కోట్లతో పాండురంగాపురం, భద్రాచలం పనులు పూర్తి చేయబోతున్నామని తెలిపారు. తెలంగాణలో ఏకకాలంలో 40 రైల్వేస్టేషన్లను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని వివరించారు. ఇప్పటికే ఐదు వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇచ్చామని గుర్తు చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని.. దీనిని వచ్చే ఏడాది ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం

అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, ఆప్ విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నాయని ఎంపీ డీకే అరుణ అన్నారు. నీట్ పరీక్ష పేరుతో కొందరు ఉద్దేశపూర్వకంగా దేశంలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. గతంలో ఎన్నడూ పేపర్ లీక్ జరగనట్లు ఇప్పుడు వ్యవహరిస్తూ రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేందుకు కుట్రపూరితంగా ఈ అంశాన్ని రాజకీయ రంగంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. దేశాన్ని అస్థిరపరిచే లక్ష్యంతోనే ఈ ప్రచారం సాగుతోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. 'కేంద్రం తలుచుకుంటే రేవంత్ ఒక్కరోజు సీఎం కుర్చీలో ఉండరు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల అవినీతి చిట్టా మా దగ్గర ఉంది. అమాయక విద్యార్థులను రెచ్చగొట్టి పబ్బం గడపటం రాహుల్‌కు అలవాటు. కేంద్రం సహకారం లేకుండా.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయలేదు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావిడిలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. జంతర్ మంతర్ దగ్గర ఏం జరిగిందో.. ఎవరు చేయించారో తెలుసు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రం లీకైనప్పుడు అప్పటి బాధ్యులు ఎందుకు రాజీనామా చేయలేదు. గతంలో జరిగిన పేపర్ లీకేజీల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. అమాయక విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందడం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అలవాటైంది. నల్ల దుస్తులు ధరించి గేట్ల ముందు నిలబడటం తప్ప రాహుల్ గాంధీ దేశానికి, విద్యార్థులకు చేసిన మేలు ఏమిటి' అని అన్నారు.

# రాజకీయాలు అవినీతిమయం అయ్యాయి- ఇకపై నేను ఎన్నికల్లో పోటీ చేయను": సిద్ధరామయ్య

పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సిద్ధరామయ్య వివరించారు. మాండ్య జిల్లా కేఆర్ పేటలో శనివారం జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేయగా, ఆ తర్వాత తన నిర్ణయాన్ని వివరిస్తూ ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

### 'ఆ సంతృప్తి నాకు ఉంది'

కాగా, కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం డీ.కే. శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే, రాజీనామా అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం ఆఫర్ చేసిన రాజ్యసభ సీటును తాను సున్నితంగా తిరస్కరించానని సిద్ధరామయ్య చెప్పారు. తాను 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించానని, విజయాలు, ఓటములు రెండింటినీ చూశానని పేర్కొన్నారు. కానీ, తాను నమ్మిన సూత్రాలకు విరుద్ధంగా ఎప్పుడూ ప్రవర్తించకపోవడం, అంతరాత్మకు ద్రోహం చేయకపోవడం అనే సంతృప్తి ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా, కొన్ని నెలల క్రితం సిద్ధరామయ్య స్వచ్ఛందంగా కర్ణాటక సీఎం పదవి నుంచి వైదొలిగారు. అనంతరం ఆయన్ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమిస్తున్నట్లు పార్టీ ప్రకటించింది. ప్రస్తుతం డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

### మంత్రివర్గ విస్తరణ- ఢిల్లీకి సీఎం

ఇదిలా ఉండగా, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమవుతున్న వేళ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోమవారం ఢిల్లీకి బయలుదేరనున్నారు. అక్కడ పార్టీ పెద్దలతో సమావేశమై మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా ఊపే అవకాశం ఉంది. కర్ణాటక భవన్‌లో కేంద్ర మంత్రులు, కర్ణాటకకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలతో సమావేశం కానున్నారు. అనంతరం, పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణకు అనుమతి కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాహుల్ గాంధీతో చర్చించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. అయితే, మంత్రి పదవి కోసం కొంతమంది ఎమ్మెల్యేలు చివరి నిమిషంలో లాబీయింగ్ చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారని సమాచారం. ఇందుకోసం ఢిల్లీకి పయనమయినట్లు సమాచారం. కాగా, గత వారం, నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించి రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన ఆందోళన కారణంగా, ముఖ్యమంత్రి డీకే, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేపీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్ మంత్రివర్గ విస్తరణపై చర్చించలేకపోయారు. ఇప్పుడు నీట్ పోరాటం ముగిసింది కాబట్టి, రాహుల్ గాంధీతో కలిసి మంత్రివర్గ విస్తరణకు అనుమతి పొంది, మంత్రుల జాబితాను ఖరారు చేసే అవకాశం ఉందని వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ ఏ క్షణంలోనైనా జరగవచ్చని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే స్పష్టం చేశారు.

## పాస్టెల్ రంగులు, మినిమలిస్టిక్ డిజైన్లతో యువత కోసం ప్రత్యేక క్రాకరీ తయారీ- ఒడీఓపీ పథకంతో ప్రపంచ మార్కెట్లలోనూ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ

ఒకప్పుడు సంప్రదాయ పూల డిజైన్లతో మాత్రమే గుర్తింపు పొందిన ఖుర్జా సిరామిక్ పాత్రలు ఇప్పుడు పూర్తిగా కొత్త రూపంలో దర్శనమిస్తున్నాయి. 600 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మట్టి కళను ఆధునిక అభిరుచులకు అనుగుణంగా మార్చుతూ స్థానిక యువ పారిశ్రామికవేత్తలు కొత్త తరహా క్రాకరీని తయారు చేస్తున్నారు. పాస్టెల్ రంగులు, మినిమలిస్టిక్ డిజైన్లు, జ్యామితీయ ఆకృతులతో రూపొందిస్తున్న కప్పులు, మగ్గులు, ప్లేట్లు, బౌల్స్ యువతను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఖుర్జా సిరామిక్ పాత్రల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

600 ఏళ్ల చరిత్రకు ఆధునిక హంగులు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఉన్న ఖుర్జా పట్టణం సిరామిక్ పాత్రల తయారీకి దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ కళకు సుమారు 1415వ శతాబ్దం నుంచి చరిత్ర ఉందని చెబుతారు. ఆ కాలంలో ఈజిప్టు, సిరియా, ముల్తాన్ ప్రాంతాల నుంచి వచ్చిన కుమ్మరులు మధ్య ఆసియా, పర్షియన్ సాంకేతికతలను భారతీయ కళాశైలితో మేళవించి ఈ ప్రత్యేక సిరామిక్ సంప్రదాయానికి శ్రీకారం చుట్టినట్లు చరిత్రకారులు పేర్కొంటున్నారు.

యువత అభిరుచులకు తగ్గ డిజైన్లు

ప్రస్తుతం ఖుర్జాలో సుమారు 800 నుంచి 1,000 వరకు చిన్న, మధ్యతరహా, పెద్ద సిరామిక్ తయారీ యూనిట్లు పనిచేస్తున్నాయి. కొత్త తరం పారిశ్రామికవేత్తలు మార్కెట్‌లో వస్తున్న మార్పులను గుర్తించి

# గొడ్డలి పార్టీ ట్రాప్‌లో పడొద్దు

మొదటి పేజి తరువాయి

బూత్ కన్వీనర్లు, పార్టీ కమిటీలు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేస్తూ ప్రజలు, కార్యకర్తలతో ఎప్పుడూ సన్నిహితంగా ఉండాలని సూచించారు. 'అనుచరులు కాదు.. పార్టీకి నాయకులు కావాలి' అని చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేలా వ్యవహరించాలని నేతలకు సూచించారు. ఎన్నికల సమయంలో హామీలతో ఇంటింటికి వెళ్లినట్లే, ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాల గురించి వివరించాలని చెప్పారు. ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ శ్రేణులంతా అవుట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందనే



నమ్మకం ఉన్నప్పటికీ, ఏమరుపాటు వద్దని, ప్రజలకు నచ్చని పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యువత సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, 'గొడ్డలి పార్టీ' విధానాల వల్ల యువత ఎలా నష్టపోయిందనే అంశాలను కూడా వివరించాలని సూచించారు. కేవలం డబ్బుతో ప్రజల ఆదరణ పొందలేమని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ ప్రత్యర్థి పార్టీ విధానాలను ఎండగట్టాలని అన్నారు. గొడ్డలి పార్టీ ఇప్పటికీ సమాజంలో విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించిన చంద్రబాబు, ప్రజలతో నిరంతరం మమేకమైతే అలాంటి కుట్రలను సమర్థంగా తిప్పికొట్టవచ్చని పేర్కొన్నారు. అగ్రస్థాయి నాయకుల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండటాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం.. ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూటీ సీఎంవో పోస్ట్..

మొదటి పేజి తరువాయి

అసాధారణ పర్యావరణ మార్పుల నుంచి తీర ప్రాంత ప్రజలను అవి కాపాడతాయని పేర్కొంది. తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత వంటి తీవ్రమైన పరిస్థితుల నుంచి రక్షిస్తాయని తెలిపింది. మడ అడవుల పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వాటి ప్రాధాన్యం, ఆవశ్యకతపై ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూటీ సీఎంవో కార్యాలయం పోస్టు పెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది.

### డిప్యూటీ సీఎంవో ఎక్స్ పోస్టు..

'మానవాళికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరాలలో మడ అడవులు ఒకటి. అవి ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరానికి సంరక్షకులు. రాష్ట్రంలో 1,053 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం వెంబడి అసాధారణ పర్యావరణ పరిస్థితుల నుంచి రక్షిస్తున్నాయి. ముఖ్యంగా తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత, తీవ్రమైన వాతావరణ మార్పుల నుంచి తీరప్రాంత ప్రజల జీవనాధారాలను కాపాడుతూ మనకు మొదటి రక్షణ కవచంగా పనిచేస్తాయి. ఇవి గొప్ప సముద్ర జీవ వైవిధ్యాన్ని పోషిస్తాయి. మన తీరప్రాంత సమాజాలకు జీవనాధారాన్ని అందిస్తాయి. మడ అడవులను రక్షించడమంటే కేవలం అడవులను సంరక్షించడం మాత్రమే కాదు.. అది ప్రాణాలను కాపాడటం, పర్యావరణ భద్రతను బలోపేతం చేయడం, జీవనాధారాలను సురక్షితం చేయడం. ఆంధ్రప్రదేశ్ మహా హరిత గోడ ద్వారా మడ అడవుల సంరక్షణపై మా నిబద్ధత ఆచరణలో ప్రతిఫలిస్తోంది. గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేశాం. వాతావరణ మార్పుల నుంచి ఏపీకి సహజ రక్షణ కవచాన్ని బలోపేతం చేయడానికి, మన తీరప్రాంత సమాజాలను కాపాడటానికి మా సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తాం. 2026-27 సంవత్సరంలో మరో 4,000 ఎకరాలను



పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మనల్ని రక్షించే అడవులను మనం కాపాడుకుందాం. పునరుద్ధరించిన ప్రతి మడ అడవి మన తీరప్రాంతాన్ని బలోపేతం చేస్తుంది. సంరక్షించబడిన ప్రతి మడ అడవి ప్రాణాలను, జీవనోపాధులను, భవిష్యత్తును సురక్షితం చేస్తుంది' అని ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

# రక్షణ ఉత్పత్తులు, ఎగుమతుల్లో కొత్త శిఖరాలకు భారత్

మొదటి పేజి తరువాయి

కార్గిల్ విజయ్ దివస్ దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ సాయుధ దళాలు ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలను కార్గిల్ విజయ్ దివస్ అందరికీ గుర్తుచేస్తుందని అన్నారు. ఆదివారం ప్రసారమైన 136వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "నేడు రక్షణ ఉత్పత్తులు, ఎగుమతులు, మిత్ర దేశాలతో రాజకీయ సహకారం ఇలా ఏ రంగంలోనైనా భారత్ నిరంతరం కొత్త శిఖరాలను చేరుకుంటోంది. జులై ప్రారంభంలో నేను ఇండోనేసియాలో పర్యటించాను. అప్పుడు బ్రహ్మోస్, ఆస్త్రా క్షిపణుల కోసం ఇండోనేసియాతో ఒక కీలక ఒప్పందం కుదిరింది. భారత్ బ్రహ్మోస్, ఆస్త్రా క్షిపణులను ఇండోనేసియాకు భారత్ సరఫరా చేస్తుంది. దేశ రక్షణ పరికరాలు, సాంకేతికతపై ప్రపంచానికి విశ్వాసం పెరుగుతోంది. "

**- నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

ఈ నెల (జులై)లో డీఆర్‌డీఓ పినాకా దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్‌ను విజయవంతంగా పరీక్షించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ విజయం వెనుక భారత శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల సమష్టి కృషి ఉందని అభిప్రాయపడ్డారు. కేవలం రెండు- మూడు రోజుల క్రితమే డీఆర్‌డీఓ కుశ క్షిపణిని కూడా సక్సెస్‌ఫుల్‌గా పరీక్షించిందని తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఐఎన్ఎస్ మహేంద్రగిరిని భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆధునిక యుద్ధనౌకను



దేశంలోనే రూపకల్పన చేసి నిర్మించారని పేర్కొన్నారు. ఈ యుద్ధనౌక తయారీలో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను ఉపయోగించారని, ఇది పెరుగుతున్న 'ఆత్మనిర్భర్ భారత్' బలానికి ప్రతీక అని అభివర్ణించారు.

### 'యువ ఆవిష్కర్తలు దూసుకెళ్తున్నారు'

"జులై 18న దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1'ను శ్రీహరికోటలో విజయవంతంగా ప్రయోగించడంతో భారత్‌లోని ప్రతి పౌరుడు గర్వంతో ఉప్పొంగిపోయాడు. దేశ అంతరిక్ష రంగంలోని ఈ చరిత్రాత్మక ఘట్టానికి ప్రతి ఒక్కరూ సాక్షులుగా నిలిచారు. ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన భారతదేశపు మొట్టమొదటి రాకెట్ ఇది. ఒకప్పుడు ఊహకు కూడా అందని దానిని మన యువ ఆవిష్కర్తలు నిజం చేసి చూపించారు. యువ ఆవిష్కర్తలు అద్భుతమైన నైపుణ్యం, ఫ్యాషన్‌ను కనబర్చారు" అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత అథ్లెట్లు పతకాలు సాధించాలి : మోదీ

ఈ ఏడాది జులై 4న ప్రారంభించిన దేశవ్యాప్త 'క్యాచ్ ది రెయిన్' ప్రచారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వర్షపు నీటి సేకరణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం, సంప్రదాయ జలాశయాల పునరుద్ధరణ, పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అలాగే గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత అథ్లెట్స్ అద్భుతమైన ప్రదర్శన చేసి మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు పతకాలు గెలిచి దేశానికి గర్వకారణంగా నిలవాలని కోరారు.

### 'పీవీ సింధు, టీమ్ఇండియా మహిళల క్రికెట్ జట్టుకు అభినందనలు'

జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచిన పీవీ సింధును మోదీ అభినందించారు. లండన్‌లోని లార్డ్స్‌లో చారిత్రక తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేసిన టీమ్ఇండియా మహిళల క్రికెట్ జట్టునూ ప్రశంసించారు. స్థానికంగా లభించే సహజ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి గణేశ్ చతుర్థిని ఆనందంగా జరుపుకోవాలని దేశ పౌరులకు మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవమని, ఈ సందర్భంగా నేత కార్మికులకు ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది ఆగస్టు 15న ప్రతి ఇంటిలో జాతీయ జెండాను సగర్వంగా ఎగరవేయడం ద్వారా 'హర్ ఘర్ ' ప్రచారంలో పాల్గొనాలని కోరారు.

# ఏపీకి మరో భారీ పెట్టుబడి - రూ.1,250 కోట్లతో అయస్కాంతాల తయారీ పరిశ్రమ

మొదటి పేజి తరువాయి



ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరిశ్రమలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ పరిశ్రమలకు అవసరమైన నియోడైమియం ఐరన్ బోరాన్ అయస్కాంతాలను ఇప్పటి వరకు పూర్తిగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నారు. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం భారీగా ఖర్చవుతోంది. ఈ సమస్యకు చెక్ పెడుతూ ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ మేనకూరులో ఈ అయస్కాంతాల తయారీకి శ్రీకారం చుట్టింది. అత్యుత్తమ జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. ఈ తయారీకి అవసరమైన కీలకమైన ఖనిజ సంపద మన రాష్ట్రంలోనే పుష్కలంగా అందుబాటులో ఉండటం మరో సానుకూల అంశం. కూటమి ప్రభుత్వ కృషితో ఏపీకి క్యూ : రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తోంది. ప్రభుత్వ పారిశ్రామిక అనుకూల విధానాల ఫలితంగా రాష్ట్రంలో ఎలక్ట్రానిక్, సెమీకండక్టర్, పీసీబీ తయారీ పరిశ్రమలు భారీగా ఏర్పాటు అవుతున్నాయి. ఈ పారిశ్రామిక అనుకూల వాతావరణంలో భాగంగానే ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ ఈ భారీ పెట్టుబడికి ముందుకొచ్చింది. నిజానికి ఈ సంస్థ ఇప్పటికే మేనకూరు పారిశ్రామికవాడ కేంద్రంగా లిథియం అయాన్ బ్యాటరీల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తోంది. ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు అనుబంధంగానే ఈ నూతన అయస్కాంతాల తయారీ కేంద్రాన్ని కూడా నెలకొల్పాలని నిర్ణయించింది. 25 ఎకరాల కేటాయింపు : ఈ భారీ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ద్వారా మేనకూరు పారిశ్రామిక వాడలో 25 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ఈ ప్రాజెక్టును దశలవారీగా విస్తరించనున్నారు. మొదటి దశలో ఏడాదికి 1,200 టన్నుల అయస్కాంతాలను ఉత్పత్తి చేసే సామర్థ్యంతో ఈ పరిశ్రమను ప్రారంభిస్తారు. భవిష్యత్తులో ఈ ఉత్పాదక సామర్థ్యాన్ని 10 వేల టన్నులకు పెంచే దిశగా యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేసింది. స్థానికులకు ఉపాధి అవకాశాలు : ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు భారీగా మెరుగుపడనున్నాయి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. పరోక్షంగా మరికొంత మందికి ఉపాధి దొరకనుంది. పరిశ్రమల ఏర్పాటుతో అనుబంధ రంగాలు సైతం అభివృద్ధి చెందుతాయి. మొత్తానికి తిరుపతి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడానికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

# కొమురవెల్లి మల్లన్న చెంతకు రైలు కూత...

మొదటి పేజి తరువాయి

మాత్రమే రాజకీయాలు చేయాలని, ఎన్నికలు ముగిసిన తర్వాత దేశ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలన్నదే బీజేపీ లక్ష్యమని బండి సంజయ్ పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో రైల్వే సౌకర్యాల విస్తరణతో పాటు రహదారుల నిర్మాణాన్ని కూడా మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కొమురవెల్లి ప్రాంతానికి రైల్వే సౌకర్యం అందుబాటులోకి రావడంతో భక్తులకు మాత్రమే కాకుండా స్థానిక ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలగనుంది. చెర్యాల, మద్దూరు, ధూల్మిట్ట మండలాల ప్రజలకు రైలు ప్రయాణం అందుబాటులోకి రావడం వల్ల హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఇప్పటివరకు కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే భక్తులు ప్రధానంగా బస్సులు, కార్లు, ఇతర ప్రైవేటు వాహనాలపైనే ఆధారపడేవారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల నుంచి ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు కొమురవెల్లి పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తుంటారు. అయితే రోడ్డు మార్గంలో ప్రయాణించే సమయంలో ట్రాఫిక్, వాహనాల కొరత, వేచి ఉండాల్సిన పరిస్థితులు వంటి సమస్యలు ఎదురయ్యేవి. రాజీవ్ హైవే నుంచి కొమురవెల్లి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రధాన రహదారి నుంచి ఆలయ ప్రాంతానికి చేరుకోవడానికి భక్తులు అదనపు ప్రయాణం చేయాల్సి వచ్చేది. తిరుగు ప్రయాణంలో కూడా ప్రధాన రహదారిపై బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు తరచుగా ఉండేవి. ముఖ్యంగా మల్లన్న జాతర, శివరాత్రి, ఇతర పర్వదినాల్లో భక్తుల రద్దీ భారీగా పెరగడంతో రోడ్డు ప్రయాణం మరింత కష్టతరంగా మారేది. హైదరాబాద్ నుంచి కొమురవెల్లికి సుమారు 110 కిలోమీటర్ల మేర రోడ్డు ప్రయాణం చేయాల్సి వచ్చేది. కరీంనగర్ నుంచి సుమారు 90 కిలోమీటర్ల రహదారి ప్రయాణం అవసరమయ్యేది. చాలామంది ప్రయాణికులు తమ గమ్యస్థానానికి చేరుకునేందుకు రెండు లేదా మూడు వేర్వేరు వాహనాలను మార్చాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో ప్రయాణ సమయం పెరగడంతో పాటు రవాణా ఖర్చులు కూడా అధికమయ్యేవి. కొత్త రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో ఈ పరిస్థితిలో గణనీయమైన మార్పు వస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైలు ద్వారా కొమురవెల్లికి చేరుకుని మల్లన్న స్వామిని దర్శించుకోవడం భక్తులకు మరింత సౌకర్యవంతంగా మారనుంది. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో వచ్చే కుటుంబాలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఈ రైల్వే సౌకర్యం ఎంతో ఉపయోగపడనుంది. ప్రతిరోజూ ఈ ప్రాంతంలో విద్యార్థులు, చిన్నతరహా వ్యాపారులు, ఉద్యోగులు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉంటుంది. సుమారు 100 నుంచి 200 మంది వరకు వివిధ అవసరాల కోసం రాకపోకలు సాగిస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. వీరికి కూడా రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణ సమయం, ఖర్చు తగ్గే అవకాశం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు లేదా ప్రైవేటు వాహనాల్లో కొమురవెల్లికి వచ్చే వారికి ఒక్కొక్కరికి సుమారు రూ.100 నుంచి రూ.200 వరకు ఖర్చు అవుతుండేది. కరీంనగర్ నుంచి వచ్చే ప్రయాణికులకు సుమారు రూ.100 నుంచి రూ.150 వరకు ఖర్చు అయ్యేది. రైలు ప్రయాణం అందుబాటులోకి రావడంతో రవాణా ఖర్చులు సగానికి తగ్గే అవకాశం ఉందని ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే స్టేషన్ ప్రారంభంతో కొమురవెల్లి పుణ్యక్షేత్రానికి భక్తుల రాక మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. భక్తుల సంఖ్య పెరిగితే ఆలయ పరిసర ప్రాంతాల్లోని పూలు, ప్రసాదాలు, పూజా సామగ్రి, హోటళ్లు, చిన్న వ్యాపారాలు, ఇతర వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతం లభించే అవకాశం ఉంది. తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. కొమురవెల్లి మల్లన్న ఆలయానికి తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. కొత్త రైల్వే స్టేషన్ ద్వారా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగు పడనుంది. కొమురవెల్లి పుణ్యక్షేత్రానికి రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలాకాలంగా కొనసాగుతోంది. భక్తులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని పలుమార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. చివరకు రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో వారి చిరకాల ఆకాంక్ష నెరవేరినట్లయింది. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఎంపీలు రఘునందన్‌రావు, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమానికి ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ప్రారంభం కేవలం రవాణా సౌకర్యం కల్పించే కార్యక్రమం మాత్రమే కాకుండా, పుణ్యక్షేత్ర అభివృద్ధికి కొత్త దిశను చూపించే కీలక పరిణామంగా స్థానికులు అభివర్ణిస్తున్నారు. రైలు రాకతో కొమురవెల్లి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని భావిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ నుంచి కొమురవెల్లి మల్లన్న ఆలయం వరకు అనుసంధాన రవాణా సౌకర్యాలను కూడా మరింత బలోపేతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. రైలు సమయాలకు అనుగుణంగా బస్సులు, ఇతర ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంటే భక్తులకు మరింత ప్రయోజనం కలుగుతుందని చెబుతున్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో మల్లన్న భక్తుల ప్రయాణ కష్టాలకు తెరపడనుంది. రోడ్డు మార్గంలో గంటల తరబడి ప్రయాణించి, వాహనాల కోసం ఎదురుచూసే పరిస్థితులకు బదులుగా రైలు ప్రయాణంతో తక్కువఅవకాశం ఉంది.

## కుమారుడు కుశల్ జ్ఞాపకార్థం ఉచిత సేవలకు శ్రీకారం చుట్టిన తండ్రి మజ్జి సోమేష్

### పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు చేతుల మీదుగా ప్రారంభం




**ప్రజా న్యూస్. వైజాగ్ స్టాప్ రిపోర్టర్ పీ.ఎం నాయుడు. జూలై. 26**
తన కుమారుడు మజ్జి కుశల్ జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ప్రముఖ సామాజిక సేవకుడు మజ్జి సోమేష్, విశాఖ నగరంలోని పారిశ్రామిక ప్రాంత ప్రజలకు పూర్తిగా ఉచితంగా అంబులెన్స్, మృతదేహాల భద్రపరిచే ఫ్రీజర్ బాక్స్, అంతిమయాత్ర వాహన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు.మల్కాపురం మెయిన్ రోడ్డులోని 61వ వార్డు కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.వి.జె.ఆర్. నాయుడు గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ ఉచిత సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మజ్జి సోమేష్ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతంలో నివసించే పేద, మధ్యతరగతి కుటుంబాలు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలనే సంకల్పంతో ఈ సేవలను పూర్తిగా ఉచితంగా ప్రారంభించినట్లు తెలిపారు. తన కుమారుడు మజ్జి కుశల్ జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలిపేలా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని చెప్పారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మజ్జి సోమేష్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

## జగన్ 2.0 సూపర్ యాప్' ను ఆవిష్కరించిన మళ్ళా విజయప్రసాద్.




**ప్రజా న్యూస్. వైజాగ్ స్టాఫ్ రిపోర్టర్ పీ.ఎం నాయుడు. జూలై. 26**
వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'జగన్ 2.0 సూపర్ యాప్' ను ఆదివారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ మిందిలో గల వైకాపా కార్యాలయంలో నియోజకవర్గం వైకాపా పరిశీలకులు డాక్టర్ జహీర్ అహమ్మద్ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు, కార్యకర్తలు కోసం ఈ సూపర్ యాప్ ను డిజైన్ చేశారని పార్టీ నేతలంతా నేరుగా కార్యకర్తలతో టచ్లో ఉండేలా ఈ యాప్ను రూపొందించారన్నారు. ఈ యాప్లో మరో మంచి అంశం ఏమిటంటే, పార్టీలో నిర్వహించే ప్రతీ సమావేశం, ప్రెస్మీట్లు, ముఖ్యమైన కార్యక్రమాలు, ప్రకటనలు అన్నీ కూడా ఈ యాప్లో లైవ్ ఫీడ్ ద్వారా ప్రతీ కార్యకర్తకు అందుబాటులో ఉంటాయన్నారు. భవిష్యత్తులో ఈ యాప్ను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని కార్యకర్తలు ఎక్కడైనా, ఏమైనా ఇబ్బంది పడుతుంటే వాటిని ఈ యాప్లో పోస్ట్ చేయడం, ఆ తర్వాత పార్టీ వాటిపై స్పందించడం జరుగుతుందన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన 'సర్' పై నాయకులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, పలు వార్డుల అధ్యక్షుల్లు, కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, వార్డుస్థాయి నాయకులు, వైకాపా అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## సీపీఐ నేత పముజుల దశరథరామయ్యకు సోమిరెడ్డి నివాళి



**నెల్లూరు, జూలై 26 (ప్రజా న్యూస్ నెట్వర్క్):** కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) సీనియర్ నాయకులు పముజుల దశరథరామయ్య భౌతికకాయానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరులోని సీపీఐ జిల్లా కార్యాలయంలో నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ, పముజుల దశరథరామయ్య తన జీవితమంతా ప్రజల సమస్యల పరిష్కారానికే అంకితం చేశారని కొనియాడారు. సౌత్ మోపూరు సర్పంచ్గా, నెల్లూరు ఎంపీపీగా ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తుచేశారు.ప్రజా ఉద్యమాల్లో దశరథరామయ్య తమకు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. జక్కా వెంకయ్య, దశరథరామయ్య, బీజేపీ వరదయ్య వంటి పెద్దలందరూ కలిసి సారా వ్యతిరేక ఉద్యమ కమిటీకి తనను కన్వీనర్గా నియమించి ఉద్యమాన్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు.థర్మల్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు వ్యతిరేకంగా కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాల్లో దశరథరామయ్య కీలక పాత్ర పోషించారని చెప్పారు.తాను తొలిసారి ఎమ్మెల్యేగా, అనంతరం మంత్రిగా ఉన్న సమయంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కనుపూరు కాలువ అభివృద్ధి, రూపురేఖల మార్పులో దశరథరామయ్య విశేష కృషి చేశారని సోమిరెడ్డి తెలిపారు.దశరథరామయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఉద్యమ స్ఫూర్తి, ప్రజాసేవా తపన తరతరాలకు ఆదర్శంగా నిలిచి చిరస్మరణీయంగా ఉంటుందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాళులర్పించారు.

## ఎస్సీ గురుకులాల ఎత్తివేతకు వ్యతిరేకంగా కలెక్టరేట్ ముట్టడి నేడు

బహుజన సమాజ్ పార్టీ – బహుజన యూత్ ఫోర్స్




ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా.

**నెల్లూరు, జూలై 26 (ప్రజా న్యూస్ నెట్వర్క్):** రాష్ట్రంలో ఎస్సీ గురుకులాల ఎత్తివేత నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ), బహుజన యూత్ ఫోర్స్ (బీవైఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించి, ఎస్సీ గురుకులాలను పునరుద్ధరించడంతో పాటు దళిత విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు.దళిత, బహుజన విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ఈ పోరాటాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొంటూ, విద్యార్థులు, తల్లిదండ్రులు, యువత, దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, బహుజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నాయకులు మాట్లాడుతూ, విద్యే బహుజన సమాజానికి ప్రధాన ఆయుధమని, గురుకులాల ఎత్తివేత దళిత, బహుజన విద్యార్థుల భవిష్యత్తుపై దాడితో సమానమని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని గురుకులాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ, సోమవారం నెల్లూరు కలెక్టరేట్కు బహుజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని బహుజన యూత్ ఫోర్స్, బీఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు.

## 54 వ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు



**కుత్బుల్లాపూర్ జులై 26 ప్రజా న్యూస్ నెట్వర్క్**
తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 294 డివిజన్ బహదూర్పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ కాలనీ దగ్గర, నిర్వహించిన 54 వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ 294 డివిజన్ బహదూర్పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుత్బుల్లాపూర్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి భూపతి రెడ్డి శ్రీధర్ రెడ్డి కావలి గణేష్ శ్రీశైలం యాదవ్ సాధు యాదవ్ నర్సింహారెడ్డి అమర్ పటేల్, బీరా యాదవ్, శివారెడ్డి 294 డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ వాసులు మరియు టీమ్ బికెఆర్ సభ్యులు పాల్గొన్నారు.

## తలుపులమ్మ ఆలయానికి భక్తుల పోటెత్తిన రద్దీ.. ఒక్కరోజు ఆదాయం రూ.16.68 లక్షలు



**తుని (లోవ), జూలై 26 ప్రజా న్యూస్ నెట్వర్క్:**
లోవలోని శ్రీ తలుపులమ్మ దేవస్థానానికి ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆలయం తెరిచి ఉండగా, సుమారు 45 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి విశ్వనాధ రాజు తెలిపారు. ఆదివారం రోజున ప్రసాదాల విక్రయం ద్వారా రూ.4,32,055, పూజా టిక్కెట్ల ద్వారా రూ.9,84,810, కేశఖండన టిక్కెట్ల ద్వారా రూ.32,480, వాహన పూజలు, ఇతర సేవా టిక్కెట్ల ద్వారా రూ.27,600, కాటేజీల ద్వారా రూ.94,770, ఇతర విరాళాల ద్వారా రూ.81,304, వేద ఆశీర్వచనం ద్వారా రూ.15,624 ఆదాయం సమకూరిందని తెలిపారు. దీంతో మొత్తం రూ.16,68,643 ఆదాయం నమోదైనట్లు వెల్లడించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కార్యనిర్వహణాధికారి విశ్వనాధ రాజు, దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పి. భాస్కర సత్యనారాయణ పర్యవేక్షించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.

## రూ.6 కోట్లతో 'నారాయణ విద్యా వాహనం'.. వీఆర్సీ స్కూల్లో షరణి సైకిల్ రైడ్

**నెల్లూరు, జూలై 26 (ప్రజా న్యూస్ నెట్వర్క్):** నెల్లూరు నగరంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల చదువు, రవాణా సౌకర్యాల మెరుగుదలకు 'నారాయణ విద్యా వాహనం' పేరుతో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి శనివారం చారిత్రాత్మక వీఆర్సీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వయంగా సైకిల్ తొక్కి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.నెల్లూరు నియోజకవర్గంలోని 23 ప్రభుత్వ, మున్సిపల్ హైస్కూళ్ల విద్యార్థుల కోసం సుమారు రూ.6 కోట్ల సొంత నిధులతో రెండు విడతల్లో మొత్తం 10 వేల సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు షరణి ప్రకటించారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం 4 గంటలకు వీఆర్సీ గ్రౌండ్లో జరిగే తొలి విడత కార్యక్రమంలో 7 వేల సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మిగిలిన 3 వేల సైకిళ్లను దసరా పండుగ కానుకగా రెండో విడతలో అందజేస్తామని వెల్లడించారు.హరనాథపురం వంటి దూర ప్రాంతాల నుంచి వీఆర్సీ పాఠశాలకు విద్యార్థులు రోజూ 40 నిమిషాలకు పైగా కాలినడకన ప్రయాణించాల్సి వస్తోందని, ముఖ్యంగా ఆడపిల్లల భద్రతపై తల్లిదండ్రుల్లో ఉన్న ఆందోళనను దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు షరణి తెలిపారు. పార్టీ లేదా ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, నెల్లూరు ప్రజలపై ఉన్న అభిమానంతో తమ కుటుంబం తరపున ఈ వ్యయాన్ని భరిస్తున్నట్లు స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు, ఆధునిక మౌలిక వసతులు, నిపుణులైన ఉపాధ్యాయులు, 9వ తరగతి విద్యార్థులకు ఉచిత ఒలింపియాడ్, ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల్లోకి వెళ్లినప్పుడు విద్యార్థులు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, ఇది నెల్లూరు విద్యా రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, వీఆర్సీ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్రావు, టీడీపీ నాయకులు జహీర్, బాలాజీ, తిరుమల నాయుడు, మైనుద్దీన్, దర్శి హరికృష్ణ, అశోక్, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముడుపుల కోసమా..? అసెస్మెంట్ కాపీ సవరణలో జాప్యం

### మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ బాధితుడి ప్రదక్షిణలు.. ఉన్నతాధికారుల విచారణకు స్థానికుల డిమాండ్




**సూర్యాపేట, జూలై 26 (ప్రజా న్యూస్ నెట్వర్క్):** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని నేరేడుచర్ల మండలంలోని ఓ గ్రామ పంచాయతీలో అసెస్మెంట్ కాపీలో పేరు, ఇతర వివరాలు తప్పుగా నమోదైనప్పటికీ మూడు నెలలుగా సవరణ చేయకుండా బాధితుడిని కార్యాలయం చుట్టూ తిప్పిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.బాధితుడు పలుమార్లు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శిని కలిసి అసెస్మెంట్ కాపీలోని తప్పులను సరిచేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ఆస్తి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.అదే మండలంలోని ఇతర గ్రామ పంచాయతీల్లో ఇలాంటి తప్పులను వెంటనే సరిచేస్తున్నప్పటికీ, ఈ గ్రామంలో మాత్రం నెలల తరబడి జాప్యం ఎందుకు జరుగుతోందనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆలస్యం వెనుక ముడుపుల కోసం ఒత్తిడి ఉందా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలు స్వతంత్రంగా ధృవీకరించబడలేదు.ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## పోలీసుల ఆరోగ్యమే ప్రజల భద్రతకు బలం

### ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ నరసింహ ఐపీఎస్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 26 ప్రజా న్యూస్ నెట్వర్క్:**
పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించగలరని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో, డివైన్ టచ్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, లివర్ ఫైబ్రోస్కాన్ పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సును ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డాక్టర్ విజయ మోహన్, డాక్టర్ సంధ్య మోహన్, డీఎస్పీలతో కలిసి శిబిరాన్ని పరిశీలించారు. సుమారు 200 మంది పోలీసు సిబ్బందికి అత్యంత ఖరీదైన లివర్ ఫైబ్రోస్కాన్, రక్త సంబంధిత వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా రక్షణలో నిరంతరం విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా సమానంగా శ్రద్ధ చూపాలని సూచించారు. సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఒత్తిడి లేని జీవనశైలి ద్వారా కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని తెలిపారు. విధులతో పాటు కుటుంబ సభ్యులతో సమయం గడపడం కూడా మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డివైన్ టచ్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ విజయ మోహన్ పోలీసు సిబ్బందికి ఆరోగ్యకరమైన జీవన విధానం, లివర్ ఆరోగ్య పరిరక్షణ, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరసింహ చారి, సీఐ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు మరియు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులకు పెరుగుతున్న ఆదరణ

### అడ్మిషన్ల పెరుగుదలపై కలెక్టర్ హర్షం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 26 ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
సూర్యాపేట జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందని, జిల్లాలో ప్రభుత్వ బడుల్లో అడ్మిషన్లు గణనీయంగా పెరగడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ (జెడ్ పి హెచ్ స్) పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో ఆ పాఠశాలలో 121 మంది కొత్త విద్యార్థులు చేరడం అభినందనీయమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 10,113 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించిన కలెక్టర్, మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.10 లక్షల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## గోల్కొండ బోనాల తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 26 (ప్రజా న్యూస్ నెట్వర్క్):** గోల్కొండలో నిర్వహించిన శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గోల్కొండకు చెందిన రాఘవ, రాహుల్, వరుణ్ తేజ్, ఎల్ఎన్ఆర్ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్ శ్రీ జగదాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం తొట్టెల ఊరేగింపు నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ను శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్, క్యాతం అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖపట్నం మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహణ



**ప్రజా న్యూస్.. వైజాగ్ స్టాప్ రిపోర్టర్ పి.ఎం నాయుడు. జూలై. 26** :విశాఖపట్నం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మల్కాపురం పోలీస్ స్టేషన్ సి.ఐ ఈ.నరసింహారావు ఆధ్వర్యంలో ఉన్న ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో ఈరోజు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా ఒక బెల్ట్ షాప్పై దాడి చేసి, 180 మి.లీ. సామర్థ్యం గల 13 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గోర్ల దేవి, ఎన్. కనకరాజు, వయస్సు 35 సంవత్సరాలు, గ్యాస్ గోడౌన్, ఇందిరా కాలనీ, మల్కాపురం ను నిందితురాలిగా గుర్తించి, ఆమెపై ఏపీ ఎక్సైజ్ చట్టం కింద మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అదేవిధంగా, సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న మూడు. వాహనాలను స్వాధీనం చేసుకుని, తదుపరి చర్యల నిమిత్తం మల్కాపురం పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ సందర్భంగా ప్రజలు చట్టాలను గౌరవిస్తూ అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడకుండా ఉండాలని, అలాగే వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన అన్ని చట్టబద్ధ పత్రాలను వెంట ఉంచుకోవాలని మల్కాపురం పోలీసులు సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## నేటి నుండి ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచారం..!



**పల్నాడు.. జూలై 26 ప్రజా న్యూస్ నెట్ వర్క్**
కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించేందుకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పిలుపు మేరకు నేటి నుండి నియోజకవర్గంలో 'ఇంటింటికీ తెలుగుదేశం– ప్రతి ఇంటికీ జూలకంటి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్ తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు కారంపూడి మండలం చినగార్లపాడు గ్రామం నుంచి శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రారంభిస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి ముందుగా పేటసన్నెగండ్ల అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రచారం చేస్తారని సురేష్ తెలిపారు. కావున కూటమి పార్టీల శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి, ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఇంటికి ప్రచారం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని కోరారు...

# చిట్టిబాబుగా వెంకటేశ్.. 'ఆదర్శ కుటుంబం' ఇదే



వెంకటేశ్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న సరికొత్త చిత్రం 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం.47'. శ్రీనిధిశెట్టి కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీకి సంబంధించి చిత్ర బృందం ఆసక్తికర అప్‌డేట్‌ను పంచుకుంది. 'ఆదర్శ కుటుంబం' ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయడానికి సిద్ధమైంది. జులై 27న స్పెషల్ అప్‌డేట్‌ను పంచుకోనుంది. ఈ సందర్భంగా కీలక నటులు ఏయే పాత్రల్లో కనిపించనున్నారో తెలియజేసింది. ఇందులో చిట్టిబాబు అనే పాత్రలో ఇద్దరు బిడ్డల తండ్రిగా వెంకటేశ్ నటిస్తున్నారు. స్వర్ణగా శ్రీనిధి శెట్టి, సంపూర్ణగా యువిన పార్వతి, శర్వాగా రాజ్ ప్రజ్వల్ నటిస్తున్నారు. జులై 27న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. అక్టోబరు 2న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. కుటుంబ అంశాలతో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో వెంకటేశ్ మధ్యతరగతి కుటుంబ పెద్దగా కనిపించనున్నారు. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమాకోసం ఎదురు చూసిన ప్రేక్షకులకు 'ఆదర్శకుటుంబం'తో ఆకలనెరవేరనుంది.



## నిరసనలకు వ్యతిరేకంగా రీల్స్ చేయమన్నారు....

నీట్ పేపర్ లీక్ దుమారం వేళ విద్యార్థుల నిరసనలపై బిగ్‌బాస్ బ్యూటీ ఆకాంక్ష పూరి సంచలన వ్యాఖ్యలు చేసింది. కాక్రోచ్ జనతా పార్టీతో పాటు విద్యార్థుల నిరసనలకు మద్దతు తెలిపితే తనకు భారీగా డబ్బులు ఇస్తామని కొందరు ఆఫర్ చేశారని అన్నది. జంతర్ మంతర్ వెళ్లడానికి ఫస్ట్ క్లాస్ ఫ్లైట్ టికెట్స్ ఇస్తామన్నారు. ఈ నిరసనలపై రీల్స్, పోస్ట్‌లు పెట్టమని అడిగారు. వాటి కోసం డబ్బులు అరేంజ్ చేస్తామన్నారు. చాలా మంది క్రియేటర్లకు ఇలాంటి ఆఫర్లు వచ్చాయి. కొందరు డబ్బులకు ఆశపడి అంగీకరిస్తున్నారు. నేను మాత్రం ఒప్పుకోలేదు. విద్యార్థుల పోరాటానికి నిజాయితీగా మద్దతు తెలిపాలని అనుకున్నా" అంటూ ఆకాంక్ష చెప్పుకొచ్చింది.



## సౌత్ కంటే బాలీవుడ్ బెటర్

సౌత్ ఇండస్ట్రీపై మిల్కీ బ్యూటీ తమన్నా సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇటీవల ఫోర్బ్స్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడింది. హీ-రోయిన్లను గౌరవించే తీరు, స్వేచ్ఛ విషయంలో సౌత్ ఇండస్ట్రీతో పోలిస్తే బాలీవుడ్ ఎంతో మెరుగు. ప్రత్యేక గీతాలను ఐటెం సాంగ్స్ అని పిలవడం ఇబ్బందిగా అనిపిస్తుంది. తెలుగు, తమిళం, మలయాళ ఇండస్ట్రీలో పురుషాధిక్యత చాలా ఎక్కువ. కథానాయిక అనగానే కొందరిలో చులకన భావం కనిపిస్తుంది. తాను చాలాసార్లు ఎదుర్కొన్నా. గ్లామర్ కోసమే హీరోయిన్లను సినిమాల్లో తీసుకునే సంస్కృతి సౌత్‌లో కొనసాగుతూనే ఉంది. వారిని ఓ గ్లామర్ డాల్స్‌లానే చూస్తారు. అది తెలిసి కూడా తప్పనిసరి పరిస్థితుల్లో నేను చాలా సినిమాలు అంగీకరించా" అని తమన్నా చెప్పుకొచ్చింది.



## ఈ మూవీలో ట్విస్ట్‌లు ఊహించలేరు..

* జయకృష్ణ ఘట్టమనేని

"ఘట్టమనేని అభిమానుల నమ్మకాన్ని నిలబెట్టాలి. మంచి కథలు, మంచి పాత్రలు చేయాలి'' అంటున్నారు జయకృష్ణ ఘట్టమనేని. అజయ్ భూపతి దర్శకత్వంలో ఆయన నటించిన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. రషా థడానీ కథానాయిక. మోహన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారు. నిర్మాత పి. కిరణ్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్వినీదత్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జులై 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా జయకృష్ణ ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు.

**అన్ని అంశాలు కుదిరాయి..**

"నాకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం. అందుకే రెండేళ్ల పాటు ముంబయి, పుదుచ్చేరిలలో శిక్షణ తీసుకున్నా. ఆ తర్వాత న్యూయార్క్ కూడా వెళ్లాను. ఒకసారి జెమినీ కిరణ్‌గారు నాకు అజయ్‌ను పరిచయం చేశారు. ఆయన చెప్పిన కథ చాలా అద్భుతంగా అనిపించింది. ఒక మంచి ఎమోషన్, మంచి క్యారెక్టర్ ఉన్న కథతో ప్రేక్షకుల ముందుకు రావాలని అనుకున్నాను. అలా అన్ని అంశాలు ఈ కథలో కుదిరాయి.

**బాబాయ్ మెచ్చుకున్నారు..**

"మహేష్ బాబాయ్ ప్రతి విషయంలో మార్గ నిర్దేశం ఇస్తారు. ఆయన సినిమా చూశారు. చాలా హ్యాపీగా ఫీలయ్యారు. యాక్షన్ సీక్వెన్స్‌లు, సాంగ్స్ చాలా నచ్చాయని చెప్పారు. స్క్రీన్‌మీద చాలా డిఫరెంట్‌గా ఉన్నానని, క్యారెక్టర్‌లోకి పూర్తిగా వెళ్లిపోయానని చెప్పారు. వైజయంతి మూవీస్ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థ ద్వారా వెండితెరకు పరిచయమవడం సంతోషంగా ఉంది. బాబాయ్ తొలిసినిమా కూడా వైజయంతి మూవీస్‌లోనే వచ్చింది"


*** ఈ ప్రయాణంలో చాలా నేర్చుకున్నా..**

"'శ్రీనివాస మంగాపురం' చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. క్యారెక్టర్స్, ఎమోషన్స్ అన్నీ కూడా రస్టిక్‌గా అనిపిస్తాయి. ఇదొక వైవిధ్యమైన లవ్‌స్టోరీ. ట్విస్టులు కూడా చాలా కొత్తగా ఉంటాయి. ఈ సినిమా కోసం 70 రోజుల పాటు అవుట్‌డోర్ షూటింగ్ చేశాం. ప్రతిదీ పబ్లిక్‌లోనే షూట్ చేశాం. ఈ ప్రయాణంలో చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇక మోహన్‌బాబుగారు వెరీ స్వీట్. చాలా క్లోజ్‌గా ఉంటారు. కెమెరా ముందుకు వచ్చే సమయంలో మాత్రం ఏకాగ్రతతో ఉంటారు"

**యాక్షన్ సినిమాలంటే ఇష్టం..**

"నాకు యాక్షన్ చేయడం చాలా ఇష్టం. యాక్టర్ కావాలనుకున్నప్పుడే మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నాను. సినిమాలో కొన్ని సర్‌ప్రైజెస్ కూడా ఉన్నాయి. వాటిని ప్రేక్షకులు ఊహించలేరు. దర్శకుడు అజయ్ భూపతి చాలా స్పష్టత ఉన్న దర్శకుడు. ఆయనతో తొలి సినిమా చేయడం నా అదృష్టం. నాకు అన్ని రకాల సినిమాలు చేయాలని ఉంది. అయితే పర్సనల్‌గా నాకు యాక్షన్ సినిమాలంటే చాలా ఇష్టం. మంచి కథలతో ప్రేక్షకులను అలరించాలని ఉంది"

## తమిళ మూవీలో పల్లెటూరి అమ్మాయిగా



రాజశేఖర్, జీవితల తనయ శివానీ నాలుగేళ్ల తర్వాత హీరోయిన్‌గా తమిళంలోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. దివంగత తమిళ అగ్ర హీరో విజయ్ కాంత్ తనయుడు షణ్ముగ పాండియన్ హీరోగా తమిళంలో వానవేదికపై పేరుతో ఓ రొమాంటిక్ యాక్షన్ లవ్‌స్టోరీగా ఈ మూవీ తెరకెక్కుతోంది. ఇందులో హీరోయిన్‌గా శివానీ నటించబోతున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ మూవీలో ఆమె పల్లెటూరి అమ్మాయిగా డీ గ్లామర్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. రా అండ్ రస్టిక్‌గా ఆమె క్యారెక్టర్ సాగుతుందని అంటున్నారు. ఈ మూవీకి తిరు దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా తెలుగులో అద్భుతం, జిలేబీ, కోటబొమ్మాలి పీఎస్‌తో పాటు విద్యావాసుల అహం అనే సినిమాలు చేసింది శివాని. 2022లో వచ్చిన అన్బరివు సినిమాతో కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.

## సీతగా ఎలా కనిపిస్తుందో..



రామానంద్ సాగర్ తెరకెక్కించిన 'రామాయణం' టీవీ సీరియల్ అప్పట్లో వచ్చిన ఆదరణ అంతా ఇంతా కాదు. రాముడి పాత్రలో అరుణ్ గోవిల్, సీతగా మెప్పించిన దీపికా చిఖ్లియా తమదైన నటనతో మెప్పించారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణ' చిత్రంలో సీత పాత్రకు సాయిపల్లవిని ఎంపిక చేయడంపై దీపిక స్పందించారు. ప్రముఖ సినీ పత్రిక 'వెరైటీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. సాయిపల్లవి మంచి నటి. సీత పాత్రలో ఆమె ఎలా కనిపిస్తుందో చెప్పలేను. ఆమె నటనను చూశాను. అద్భుతమైన ప్రతిభ ఉన్న నటి. సీత పాత్రకు ఆమె రూపం ఎంతగా సరిపోతుందో తెరపై కనిపిస్తుంది. పౌరాణిక పాత్రలను పోషించడం నటులకు పెద్ద సవాలే అని చెప్పారు.



## ఓటీటీలోకి కాక్‌టెయిల్-2

రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించిన కాక్ టెయిల్ 2 మూవీ ఓటీటీలోకి రాబోతుంది. ఆగస్ట్ 14 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. హిందీతో పాటు తెలుగు, తమిళంలో రిలీజ్ కాబోతుంది. రష్మిక, కృతి సనన్‌కు ఉన్న క్రేజ్ కారణంగా దాదాపు రూ.60 కోట్లకు కాక్ టెయిల్-2 ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకున్నట్లు సమాచారం. షాహిద్ కపూర్ హీరోగా నటించాడు. హోమీ అద్జానియా దర్శకత్వంలో దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ థియేటర్లలో 160 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఈ ఏడాది బాలీవుడ్‌లో హయ్యెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన టాప్ సిక్స్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది. దీపికా పదుకోణ్ హీరోయిన్‌గా నటించిన కాక్ టెయిల్‌కు సీక్వెల్‌గా ఈ మూవీ రూపొందింది.



## నారా రోహిత్ ట్రిపుల్ ట్రీట్

తన బర్త్‌డే సందర్భంగా నారా రోహిత్ ఫ్యాన్స్‌కు ట్రిపుల్ ట్రీట్ ఇచ్చాడు. తన కొత్త సినిమాల తాలూకు అప్‌డేట్స్‌ను శనివారం సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. హీరోగా రెండు సినిమాలతో పాటు విలన్‌గా ఓ సినిమా చేయబోతున్నట్లు ప్రకటించాడు. ప్రస్తుతం హీరోగా కపాలితో పాటు సౌండ్ ఇంజినీర్ అనే సినిమాలు చేస్తున్నాడు. ఆ మూవీస్ ఫస్ట్ లుక్‌లను మేకర్స్ రిలీజ్ చేశారు.